రాజ అనిరుద్ శ్రీరామ్‌ను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అతి చిన్న వయస్సు నుండి వివిధ విద్యా రంగ పోటీలు ఒలింపియాడ్ లో ప్రతిభ కనబరచి అవార్డులు పొందిన రాజ అనిరుద్ శ్రీరామ్ (వయస్సు 6 సంవత్సరాలు) ను జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి సోమవారం తన ఛాంబర్ నందు అభినందించారు. అబ్బాయి తండ్రి సాకేత్ రామ్ మరియు తల్లి అంజనా (క్రాంతి కలెక్టర్ కు వివరిస్తూ విద్యార్థి ప్రస్తుతం తిరుపతిలోని ఎడిఫై స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్నాడని ఇతను గత జూలై 23, 2023న సింగపూర్ లో జరిగిన (సింగపూర్ ఇంటర్నేషనల్ మ్యాథ్ ఒలింపియాడ్ ఛాలెంజ్) నందు వివిధ దేశాల నుండి 2000 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా ఈ పోటీలో రజత పతకాన్ని గెలుపొందడం జరిగిందని, అంతేకాకుండా చిన్నతనం నుండి గణితం మరియు సైన్స్ పై ఎక్కువ మక్కువ ఉండటంతో అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్స్ మరియు మెంటల్ మ్యాథమెటిక్స్ లో అనేక జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులు మరియు సర్టిఫికేట్లను గెలుచుకుని అంతర్జాతీయ మరియు ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాధించారని తెలిపారు. రాజ అనిరుద్ శ్రీరామ్ పొందిన విజయాలు, అవార్డులు/ పతకాలు :14-డిసెంబర్-2019: 160 సెకన్లలో 100 కార్డుల గుర్తించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్21-ఆగస్టు-2021: మైక్రోసాఫ్ట్ ఆఫీస్ స్పెషలిస్ట్ సర్టిఫికేట్ పొందిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడు మైక్రోసాఫ్ట్ ఆఫీస్ స్పెషలిస్ట్ సర్టిఫికేట్ పొందిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడిగా అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్ 09-ఏప్రిల్-2022: వయస్సు 7 సంవత్సరాలు - సింగపూర్ మరియు ఆసియాన్ స్కూల్స్ మ్యాథ్ ఒలింపియాడ్ - కాంస్య అవార్డ్ (1వ స్థాయి) 08-ఏప్రిల్-2023:వయస్సు 8 సంవత్సరాలు - సింగపూర్ మరియు ఆసియన్ స్కూల్స్ మ్యాథ్ ఒలింపియాడ్ - కాంస్య పురస్కారం (1వ స్థాయి) భవిష్యత్తులో మరిన్ని విజయాలు, పతకాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశీర్వదించారు.

శ్రీవాణి ఆఫ్ లైన్ టిక్కెట్లను పరిశీలించిన మీడియా నిజనిర్ధారణ కమిటీ

విశాలాంధ్ర - తిరుమల : టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగంపై మీడియా ప్రతినిధులతో ఏర్పాటైన నిజ నిర్ధారణ కమిటీ సోమవారం ఉదయం తిరుమల జేఈవో కార్యాలయం వద్ద ఉన్న శ్రీవాణి ట్రస్ట్ టికెట్ కౌంటర్ ను పరిశీలించింది. శ్రీవాణి ట్రస్ట్ మీడియా నిజ నిర్ధారణ కమిటీ అధ్యక్షుడు హెరాల్డ్ తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి నేతృత్వంలో కమిటీ ప్రతినిధులు జీ శ్రీధర్, ఆదిమూలం శేఖర్, శ్రీనివాసులు తిరుమలకు చేరుకుని భక్తులతో మాట్లాడడం జరిగింది. ఆఫ్ లైన్ లో శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్లు పొందుతున్న భక్తులను వివరాలు అడిగి తెలుసుకుంది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తున్న భక్తులతో క్యూలైన్ లోనూ, తిరుమలేశుని దర్శనానంతరం తిరిగి వెళ్తున్న భక్తులతోను మాట్లాడారు. రశీదులు పొందడం, దర్శన ఏర్పట్లు వంటి అంశాలపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో శ్రీవాణి ట్రస్ట్ నిజనిర్ధారణ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడారు. త్వరలో ఆన్ లైన్ విధానంలో శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్లు పొందేవిధానం, ఆలయ నిర్మాణాలకు నిధుల వినియోగం, బ్యాంక్ డిపాజిట్లు వంటి వివిధ అంశాలను కూడా కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. వీలైనత త్వరగా సమగ్ర నివేదికను రూపొందిస్తామని తెలిపారు.

నిరుపేదలు చదువుకు దూరం కాకూడదనే కెనరా ఉపకార వేతనాలు

ఉపకార వేతనాల పంపిణీలో కెనరా బ్యాంక్ మేనేజర్ హరీష్ రెడ్డి

విశాలాంధ్ర - సత్యవేడు: నిరుపేదలు చదువుకు దూరం కాకూడదు అన్న ఉద్దేశంతో కెనరా బ్యాంకు యాజమాన్యం కెనరా విద్యా జ్యోతి పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు సత్యవేడు కెనరా బ్యాంక్ మేనేజర్ హరీష్ రెడ్డి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని మదనంబేడు జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు చిన్నబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కెనరా విద్యా జ్యోతి పథకాన్ని వర్తింపు చేస్తున్నామన్నారు. ఇందులో కూడా బాలికలకు మాత్రమే విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పథకంలో 8, 9, 10 తరగతులకు సంబంధించి మెరిట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 5, 6, 7 తరగతులకు సంబంధించి ఒక్కొక్కరికి 2500 రూపాయలను ఉపకార వేతనంగా నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం వల్ల వారిలో విద్య పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ఉన్నత భవిష్యత్తుకు పునాది కాగలదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కెనరా బ్యాంక్ యాజమాన్యం విద్యా జ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు చిన్నబాబు మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను గుర్తించి వారికి ఉపకార వేతనాలు అందించడానికి కెనరా బ్యాంకు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. తదనంతరం 8, 9, 10 తరగతులకు సంబంధించి మెరిట్ విద్యార్థులు జ్ఞాన సౌందర్య, భార్గవి, సంగీతలకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు, అలాగే 4, 6 మెరిట్ విద్యార్థులు మహాలక్ష్మి, పల్లవి ఒక్కొక్కరికి 2,500 రూపాయలు ఉపకార వేతనాలను కెనరా బ్యాంక్ మేనేజర్ హరీష్ రెడ్డి పంపిణీ చేశారు. ఉపకార వేతనాల కింద 25 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు నాగరాజు, చెంగయ్య, గోపి, అమర్నాథ్, సరేష్ కుమార్, పద్మావతి, దయ, హిమా హిమా, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసన్, వాసు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

"గాంధీజీ గ్రామ స్వరాజ్య కలలను సహకారం చేస్తున్న సీఎం జగనన్న

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఈ మండలం కారూరు గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఈ సందర్భంగా కారూరు సర్పంచ్ శ్రీమతి ఆర్యే నిత్య సుందర్ రెడ్డి తో కలసి నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలసి సచివాలయ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గౌరవ సూళ్లూరుపేట ఎమ్మెల్యే శ్రీ కిలివేటి సంజీవయ్య మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సహకారం చేసే దిశగా గ్రామాల్లో సచివాలయ మరియు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ముఖ్యమంత్రి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా పరిపాలన అందిస్తున్న సీఎం జగనన్నను, ఆయన ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు అసమర్థుడు ప్రభుత్వం అబాండాలు వేస్తున్నాయని.. ప్రజల కోసం పాటుపడుతున్న సీఎం జగనన్న పరిపాలన స్వయంగా చూస్తున్న రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షాల బూటకపు మాటలు నమ్మే స్థితిలో లేరని.. 2024లో సైతం జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎంపీపీ కోవి రమణ రెడ్డి, సర్పంచ్ నిత్య, సుందర్ రెడ్డి, శేఖర్ బాబు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు స్థిరీకరణ: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ /మజ్దూర్ కార్మికులకు 2023-24 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి స్థిరీకరించిన వేతనాల రేట్లు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు తిరుపతి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్, మజ్దూర్ కార్మికులకు 2023-24 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించిన కనీస వేతనాల రేట్ల స్థిరీకరణ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో జిల్లా కనీస వేతనాల సమావేశం నిర్వహించి స్థిరీకరణ చేయడం జరిగింది. ఇందులోని ముఖ్య అంశాలు కింద విధంగా డిఎవి.ఈ కనీస వేతనాల రేట్ల స్థిరీకరణ ఈ సంవత్సరం ఏప్రిల్ 1, 2023 నుండి అమలు అవుతాయని దీని ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో రూ.512 మున్సిపల్ ప్రాంతంలో రూ.591 నగరపాలక సంస్థ పరిధిలో రూ.645 సెమీ స్కిల్డ్ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో రూ.538 మున్సిపల్ ప్రాంతంలో రూ.621 నగరపాలక సంస్థ పరిధిలో రూ.678 నైపుణ్యం కలిగిన స్కిల్డ్ కార్మికులకు గ్రామీణ ప్రాంతంలో రూ. 566, మున్సిపల్ ప్రాంతంలో రూ.652, నగరపాలక సంస్థ పరిధిలో రూ.713 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ కార్మిక శాఖ బాలు నాయక్, జిల్లా అధికారులు, కార్మిక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులంతా ఓటర్లుగా నమోదవ్వాలి

- ఇంటింటి పరిశీలనలో తిరుపతి ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటర్లుగా నమోదు కావాలని తిరుపతి ఓటర్ నమోదు అధికారి జి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని తిరుపతి నగర్, అన్నమయ్య మార్గ్ లోని రాడే శ్యాం అపార్ట్మెంట్, జీవకోనలో జరుగుతున్న ఓటరు నమోదు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సోమవారం ఎన్నికల సిబ్బందితో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా సిద్ధం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే ఇంటింటి సర్వేను పరిశీలించామని తెలిపారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ కేంద్రాలకు 265 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లను నియమించామని, వీరు తమ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఎవరైనా ఇల్లు మారారా, మరణించారా, మైగ్రేట్ అయ్యారా అని సర్వే నిర్వహించి యాప్ లో అప్డేట్ చేస్తారని అన్నారు. 1.1.2024 నాటికి 18 ఏళ్లు నిండే వారు అందరూ ప్రొస్పెక్టివ్ ఓటర్లుగా నమోదు చేసుకొనేందుకు బి.ఎల్.ఓ లను సంప్రదించాలని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరఫున బి.ఎల్.ఏ లను ఏర్పాటు చేసుకోవాలని ఇప్పటికే చెప్పడం జరిగిందన్నారు. ఎవరికి ఎటువంటి అనుమానాలు ఉన్నా బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లెవెల్ ఆఫీసర్ల తో కలసి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు అన్ని వార్డుల్లో ఎలక్షన్ డోర్ నంబర్, ఇంటి డోర్ నంబర్ ను ప్రతి ఇంటి వద్ద వేయించామని అన్నారు. ఆ నంబర్లు అందరికీ కనిపించేలా పెయింట్ తో కూడా వేయిస్తున్నామని చెప్పారు. కమిషనర్ వెంట అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డి.టి జీవన్ నాయక్ తదితరులు ఉన్నారు.

సైనికుల సేవలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి: తుడా చైర్మన్

విశాలాంధ్ర - పాకాల : దేశ రక్షణ కోసం మంచు కొండలలో, ఎడారులు, లోయల్లో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సైనికుల సేవలు ప్రతి ఒక్క భారతీయుడు గుర్తించుకోవాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. సోమవారం పాకాల మండలంలోని ఇరంగారిపల్లి గ్రామపంచాయతీ మద్దలపల్లి సమీపంలో బి టి బి కాశారం వద్ద 15 సెంట్లు విస్తీర్ణంలో 30 లక్షల రూపాయలు తుడా నిధులతో సైనిక విశ్రాంతిభవనానికి మోహిత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల ధైర్య సాహసాలు ఎంత చెప్పుకున్నా తక్కువేనని వారు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి విధులను నిర్వహిస్తున్నారన్నారు. పాకాల మండలంలో ఎక్కువమంది సైన్యంలో పనిచేస్తున్నారని, అలాగే సైన్యంలో పనిచేసి రిటైర్ అయిన వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉన్నదని అందుకే వారికి ఉపయోగకరంగా ఉండేందుకు సైనిక విశ్రాంతిభవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ భవనంలో 500 మంది కూర్చునేందుకు వీలుగా ఒక సమావేశ మందిరం తోపాటు రెండు గదులు, తగిన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సైనిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, జడ్పీటిసి సంగా పద్మజా రెడ్డి, సర్పంచ్ వసంత, వైఎస్సీ మండల కన్వీనర్ నరేష్ రెడ్డి, వైకాపా నాయకులు గిరిధర్ రెడ్డి, కపిలేశ్వర్ రెడ్డి, మునీర్, సురేష్, ప్రకాష్ రెడ్డి, భక్త భూపాల్ చౌదరి, నాగరాజు, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే యువతకి ఉపాధి సాధ్యం: బొజ్జల రిషితరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీతోనే యువతకి ఉపాధి కల్పించడం సాధ్యమవుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి అన్నారు. మీ అభిరాం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం, మల్లవరం గ్రామ పంచాయతీలో ఆర్ మల్లవరం, డీకే కండ్రిగ, సుబ్బయ్య గుంట, హరిజనవాడ కమ్మర పల్లి, హరిజనవాడ, ఎస్టీ కాలనీ నందు బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తాశామేలాలతో, పూల వర్షంతో స్వాగతం పలికారు. బొజ్జల రిషితరెడ్డి గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంలో ప్రతి ఇంటి వద్ద మహిళలు హారతులు పట్టి, సత్కరించారు. ఈ సందర్భంగా రిషిత రెడ్డి మాట్లాడుతూ బొజ్జల పాలనా వస్తేనే మనం ప్రశాంతంగా బ్రతకగలం అని, గ్రామస్తులందరు ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించి సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకోవాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ని ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రజలు రోడ్లు లేవని, వర్షం వస్తే నీరు నిలబడుతుందని రిషిత రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే మొదటగా గ్రామంలో రోడ్లు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖిల భారత జీవిత బీమా ఏజెంట్ల సమావేశానికి తరలిరండి

- మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: విజయవాడలో వచ్చే నెల 26 నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న అఖిల భారత జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమావేశం జయప్రదం చేయాలని ఆ యూనియన్ కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి కోరారు. శ్రీకాళహస్తి జీవిత బీమా సంస్థ కార్యాలయంలోని అతిథి గృహంలో సోమవారం యూనియన్ అధ్యక్షులు సన్నారెడ్డి నారాయణ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ... వచ్చే నెల 26, 27, 28వ తేదీల్లో విజయవాడలోని ఏ-1 కన్వెన్షన్ హాల్లో ఆల్ ఇండియా ఏజెంట్ల యూనియన్ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి శాఖ నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇక గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.25 లక్షల వరకు పెంచాలని... పాలసీల ఆలస్యపు ప్రీమియం పై విధించిన జీఎస్టీ రద్దు చేయాలని... ఏజెంట్లకు కమ్యూనిటీ భవనం నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కోశాధికారి యాదవనేని బాబురావు, యూనియన్ ఫౌండర్ శ్రీనారాయణ, నాయకులు జలగం శ్రీనివాసులు, సోయంది గోవిందరెడ్డి, బి. సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్. రామచంద్రయ్య, అంబాటి అజయ్ కుమార్ రెడ్డి, సుంకి రామచంద్రారెడ్డి, నెల్లూరు సుబ్రహ్మణ్యం రెడ్డి, కునాటి ఈశ్వర్, ఎస్.పోలమ్మ, కర్రెన్న, రమాదేవి, ప్రసన్నమ్మ, వెంకయ్య, శ్రీనివాసులు, పల్లూరు రాంబాబు, కసారం నాథమని, ఎం.మణి, కె.వి. రెడ్డి, పి.గోపి, కె.శివ ప్రసాద్, ఎస్. సుబ్రహ్మణ్యం, కె. వి. కృష్ణయ్య, మేఘశ్యామ్, రమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో ప్రారంభమైన క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ సోమవారం ప్రారంభమైంది. డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ తిరుపతిలో ఈ నెల 29 మహా జాబ్ మేళా నిర్వహించనున్నారు. అందుకోసం 2023 లో పాసైన డిగ్రీ విద్యార్థినులకు మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ జెకెసి, కంప్యూటర్ అప్లికేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్ తెలియజేశారు. డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశమన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్ కోరారు.

మహా శక్తితోనే మహిళల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా, దక్కిలి మండలము, కందలావారిపల్లె గ్రామం నందు వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాలు ప్రకారం మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి అధ్యక్షతన భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా "మహాశక్తి" కార్యక్రమం జరిగిందని ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకుడు జెన్ని, రమణయ్య గారు పాల్గొనడం జరిగింది. కందలావారిపల్లి గ్రామములో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు జెన్ని, రమణయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రవేశపెట్టిన మహా శక్తి పథకం ద్వారా తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పథకాల ద్వారా మహిళా అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డ్వాక్రా, పొదుపు సంఘాల ద్వారా మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ మహాశక్తి పథకం ద్వారా మహిళలకు భవిష్యత్తు గ్యారెంటీ కల్పిస్తున్నారు. లిబిమజ్జి జెడ్పీటిసి సభ్యులు విక్రేశ్వరం రామచంద్ర నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి 1,22,000 రూపాయలు అందుతుందన్నారు. వ్యవసాయం చేసే ప్రతి పేద రైతుకు అన్నదాత పథకం ద్వారా ఏడాదికి 20వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. లిబుదల ద్వారా పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు ఏడాదికి 15 వేల రూపాయలు ఇస్తామన్నారు.

నేటి నుంచి ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంప్

విశాలాంధ్ర - నాయుడుపేట:నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ సోమవారం తన కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో నేటినుంచి ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపు లను పట్టణ పరిధిలో ఉన్న 13 సచివాలయాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉత్తర్వుల మేరకు నేటి నుంచి 25 వ తారీకు వరకు ఈ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. నేడు గరడివీధి, రాజగోపాలపురం, గండివారితోట, బి.ఎం.ఆర్.నగర్ సచివాల యాలకు సంబంధించి గరిడివీధి సచివాలయం నందు క్యాంపు నిర్వహిస్తామని తెలియజేశారు. బుధవారం లోతులపాటిగుంట, ఎల్ ఏ సాగరం, బి.ఎం.ఆర్ నగర్, భూవయ్య కాలనీ సచివాలయాలకు సంబంధించి లోతులపాటిగుంట సచివాలయం నందు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం అర్జుగుం నగర్, జెటిపేట, శంకరాపురం సచివాలయాలకు సంబంధించి అర్జుగుంనగర్ సచివాలయం నందు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం భరత్ నగర్, తుమ్మూరు సచివాలయాలకు సంబంధించి భరత్ నగర్ సచివాలయం నందు ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహిస్తాము తెలిపారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని శ్రీనివాసరావు తెలియజేశారు.

ఇంటింటికి మరి డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ మన ఇంటికి - మన డాక్టర్ మస్తాన్ అనే కార్యక్రమం నేడు శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటికి ప్రతి గుండెకు దగ్గరవుతూ సాగుతున్న డాక్టర్ మస్తాన్ యాదవ్ మన ఇంటికి - మన డాక్టర్ మస్తాన్ అనే కార్యక్రమం ప్రారంభించి ప్రజల కష్టాలు తీర్చుతారు. ప్రజలకు భరోసా కల్పించేందుకు ముందుకు సాగుతున్న డాక్టర్ మస్తాన్ యాదవ్. వెంకటగిరి మునిసిపాలిటీ 15 వార్డ్ లో ప్రతి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. రానున్న 2024 ఎన్నికల్లో అందరం కలిసి కష్టపడి వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరవేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి శ్రీ నారాచంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి చేయడమే నా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డ్ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

అంకాలమ్మ సాక్షిగా తండ్రి ఇచ్చిన మాటను నెరవేర్చిన తనయుడు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం పంచాయతీ వడ్డిపాలెంలో గ్రామదేవత అంకమ్మ ఆలయ నిర్మాణానికి దివంగత మాజీ జెడ్పీటీసీ బొప్పన వేంకటకృష్ణయ్య గ్రామస్తులకు మాట ఇచ్చారు. అయితే ఆయన అకాల మరణంతో తండ్రి ఇచ్చిన మాటకు కట్టుబడి తనయుడు ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు శిరసా వహించి నెరవేర్చడంతో వడ్డి పాలెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నూతనంగా చేపట్టిన అంకలమ్మ ఆలయ నిర్మాణానికి పూర్తి ఆర్థిక సహాయం అందించి బొప్పన తిలక్ బాబు గ్రామస్తుల కోరికను తీర్చి తండ్రి మాటను నెరవేర్చారు. ఇటీవల ఆలయ మహా కుంభాభిషేక ఉత్సవాలు అంగరంగ వైభోగంగా జరిగాయి. ఆదివారం 40 రోజుల అనంతరం జరిగిన మండల పూజలో బొప్పన తిలక్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డి పాలెం గ్రామ పెద్దలు ఎం. దశరథయ్య, బి. రాజేంద్రయ్య, ఎం.జంగయ్య, ఎం. వెంకట కృష్ణయ్య, బి.శేఖర్, సి. సుబ్రహ్మణ్యం, బి.బాలకృష్ణయ్య, ఎం.భోజయ్య, ఎం.ఎల్లయ్య, ఎం. తంగ'రాజు, ఎం.బాలయ్య, ఎం.గోపి, మల్లి, ఎం. వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం మహత్తరమైనది : ఎంపిపి

విశాలాంధ్ర-చంద్రగిరి: మనకు జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం కల్పించిన భారత దేశాన్ని గౌరవించుకునే విధంగా చేపట్టిన నా మట్టి - నాదేశం కార్యక్రమం మహత్తరమైనదని ఎంపిపి మావిళ్లెట్టిగారి హేమేంద్రకుమార్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన నా మట్టి నాదేశం కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమ ముందు మట్టి సేకరణ గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ డాక్టర్ పద్మలత, ఎంపిడిఓ రమేష్ బాబు, ఈఓపిఆర్డి శరత్, ఏపిఓలు జ్యోతి, మమతారాణి, హరపతేర్, కళ్యాణి, ఆతాకాలి, భార్గవి, పంచా యతి కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మనక్‌తో బాల శాస్త్రవేత్తలకు సదవకాశం

- జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో సురేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇన్ స్పైర్ మనక్ తో బాలశాస్త్రవేత్తలకు చక్కని అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో సురేష్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం డివిజన్ స్థాయిలోని అన్ని యాజమాన్యాల సైన్స్ ఉపాధ్యాయులకు ఇన్ స్పైర్ నామినేషన్ల ప్రక్రియపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ...పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో మేధాశక్తిని వెలికి తీసేందుకు ఇన్ స్పైర్ మనక్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇందుకు గాను నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన ఉన్నత పాఠశాలలు ఐదు ప్రాజెక్టులు, ప్రాథమికోన్నత పాఠశాలలు మూడు ప్రాజెక్టులను సంబంధించిన నామినేషన్లను ఈ నెల 31 లోపు ఆన్లైన్ అప్లోడ్ చేయాలని సూచించారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఆన్లైన్ నామినేషన్ల ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్, ఎంఈఓ బాలయ్య, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేఘనాథ్, సుబ్రహ్మణ్యశర్మ, తదితరులు పాల్గొన్నారు.

యువత కోసం బీసీవై పార్టీ ఉద్యోగాల సంబరం

- మొదటి దశలో యువతకు 50 వేల ఉద్యోగాలు
- 500 ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలకు అవకాశం..
- సెప్టెంబర్ 2,3 తేదీల్లో జాబ్ మేళా నిర్వహణ
- బీసీవై పార్టీపార్టీ అధినేత రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు:రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య వేధిస్తోంది.. అధికారిక లెక్కల ప్రకారమే ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 13 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్లు అంచనా.. దశాబ్దాల నుండి రాజకీయం చేస్తున్న ప్రధాన పార్టీలు వారిని ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి, తప్ప భవితను బాధ్యత స్వీకరించడం లేదు.. అందుకే.. రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దే మహత్తర బాధ్యతను భుజాన వేసుకున్న "భారత చైతన్య యువజన పార్టీ" భారీ ఉద్యోగాల సంబరం నిర్వహించనుంది.. మొదటి దశలో సుమారు 500 కంపెనీల్లో 50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా సెప్టెంబర్ 2,3 తేదీల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించనుంది.. ఈ పూర్తి వివరాలను ఆదివారం ఆ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఈరోజు మీడియాకు వెల్లడించారు. పార్టీ నేతలతో కలిసి "బీసీవై ఉద్యోగాల సంబరం" పోస్టర్ ఆవిష్కరించారు.. ఆ వివరాలు ఇవే..మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ లో సెప్టెంబర్ 2,3 తేదీల్లో జరిగే ఇంటర్వ్యూలలో అదే రోజు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. 18 నుండి 35 సంవత్సరాలు వయస్సు మధ్యలోని ఎస్ఎస్సీ నుండి డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదివిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొన వచ్చని, ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూ లకు హాజరు కావాలని చెప్పారు. అర్హతలను బట్టి రూ. 13 వేల నుండి రూ. లక్షన్నర వరకు వేతనం లభించే ఉద్యోగాలు ఈ జాబ్ మేళాలో పొందవచ్చని చెప్పారు.

జగన్ అత్యంత అసమర్థ ముఖ్యమంత్రి - రామచంద్ర యాదవ్ ధ్వజం

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రభుత్వ వైఖరి, సీఎం పాలన, రెండు పార్టీల తీరుపై బీసీవై అధినేత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. ఈ నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని అసమర్థ చేతగాని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది జగన్మోహన్‌రెడ్డి సర్కార్ అని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు, ఉపాధి లేక యువత యువత ఉద్యోగాల వేటలో నిరాశా నిస్పృహల మధ్య కాలం గడుపుతున్నారు.. ఈ ఫలితంగా వచ్చే ఎన్నికలలో యువత ఓట్లతో ఆ పెద్దల బారినపడి అన్యాయం అయ్యే పరిస్థితి వస్తుందని తెలిపారు... నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా, సర్కారు పెద్దల అండ చూసుకొని ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని, సరైన వసతులు లేక యువత ఇబ్బంది పడుతున్నారని.. యువత మొత్తం భవిష్యత్తు పట్ల అభద్రతాభావంతో ఉన్నారని అన్నారు. దీని వల్ల యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగన్మోహనరెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం రెండు లక్షల 50 వేల మంది వాలంటీర్ల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆరోపించారు. నేడు సమాజంలో చిన్న చిన్న కూలీ పని పనులు చేసుకునే వారు కూడా రూ. 15 వేల నుండి 30 వేల వరకు సంపాదించి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని, పీజీలు చేసిన వారు కేవలం రూ. 5 వేల జీతంతో వాలంటీర్లుగా వారి భవిష్యత్తు లేకుండా అయిపోతుందని దీన్ని వాలంటీర్లు గుర్తించుకోవాలన్నారు. జగన్మోహనరెడ్డి తన రాజకీయ స్వార్థంతో వారి 'సేవలను అలా వినియోగించుకుంటూ వారి భవిష్యత్తు నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. పారిశ్రామిక అభివృద్ధి ఎక్కడ..?

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేశారని రామచంద్ర యాదవ్ విమర్శించారు. ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చారని, రూ. 13 లక్షల కోట్ల రూపాయల ఇన్వెస్ట్మెంట్ వస్తాయని ఆర్భాటంగా ప్రకటించుకున్నారని, కానీ రూ. 13 లక్షల రూపాయల ఇన్వెస్ట్ మెంట్ లు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. దీనికి కారణం రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న కాలంగా లేదని కాదని రాష్ట్రంలో అన్ని రకాల వనరులు ఉన్నప్పటికీ ప్రభుత్వ దోపిడీ, పెద్దల దోపిడీ, వేధింపుల వల్ల కాపన్ని కొత్త కంపెనీలు, పరిశ్రమలు వెనుకడుగు వేస్తున్నాయన్నారు. "రాష్ట్రం భాగుపడాలని, యువత భవిష్యత్తు మెరుగుపడాలని" భారత చైతన్య యువజన పార్టీ ఒక ప్రత్యేక ప్రణాళిక తీసుకురావడం జరిగిందన్నారు. వీటిని పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని చెప్పారు. యువత కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా అందరు విద్యార్థులను నైపుణ్యం కలిగించేలా కార్యాచరణ చేస్తామని, ప్రతి జిల్లాలో డిగ్రీ చేసిన విద్యార్థికి ప్రత్యేక స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ ల ద్వారా ఉద్యోగం వచ్చే వారికి శిక్షణ సమస్యలు పరిష్కరించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా కనీసం వెయ్యి స్టార్టప్ కంపెనీలను తీసుకురావడం ద్వారా 50 వేల మందికి లక్ష మంది యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. చైనా తరహా పారిశ్రామిక ప్రణాళిక ఏపీలో తీసుకువస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో 175 నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల పోటీపై త్వరలో చెప్తామని ప్రకటించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎన్ని స్థానాల్లో పోటీ చేయడం జరుగుతుందని అనే వివరాలను వెల్లడిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో మూడో శక్తిగా తమ పార్టీ కీలక భూమికను పోషిస్తుందని ఆయన అన్నారు. వైఎస్ సర్కార్ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

CTP ఆపరేటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు CTP ఆపరేటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

న్యాయవాదులు గ్రూపులు లేకుండా ఐక్యమత్యంగా ముందుకు వెళ్లాలి

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర పుంగనూరు: పట్టణంలోని కోర్టు ఆవరణ నందు న్యాయవాదుల బార్ అసోసియేషన్ భవన నిర్మాణానికి సోమవారం రోజున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూమి పూజ చేయడం జరిగింది . ముందస్తుగా న్యాయవాదులంతా మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కోర్టు ఆవరణంలో న్యాయవాదులకు బార్ అసోసియేషన్ భవనం చాలా అవసరం అన్నారు. న్యాయవాదులు ఏ సమావేశం నిర్వహించుకోవాలన్న ఈ భవనం ఉపయోగపడడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు మా దృష్టికి భవనం కావాలని తీసుకుని రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ వారికి అనుమతులు కొరకు విన్నవించుకోవడంతో వెంటనే కలెక్టర్ స్పందించి ఐదు గుంటలలో నిర్మాణం చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా న్యాయవాదులకు భారం కాకుండా ఈ భవన నిర్మాణం పూర్తిగా చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ఎంపీ నిధుల నుండి 25 లక్షలు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎంపీ నిధుల నుండి 25 లక్షలు కేటాయించి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా న్యాయవాదులంతా ఎటువంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా ఐక్యమత్యంగా ముందుకు సాగాలని కోరడం జరిగింది. వీలైనంత త్వరగా భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష వైసీపీ నాయకులు పకృద్దిన్ షరీఫ్ బార్అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించండి: డి ఆర్ ఓ

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న స్పందన, జగనన్నకు చెబుదాం ద్వారా అందిన అర్జీల పై సత్వరమే అధికారులు స్పందించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ శాఖల జిల్లా అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపి డి ఓ లు, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా డిఆర్ఓమాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాల క్రింద అందజేస్తున్న అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. ఈ మాసం 1వ తేది నుండి 20వ తేది వరకు 1,945 అర్జీలు అందగా 1,266 పరిష్కారం అయ్యాయని, 679 అర్జీలు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, వీటి పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారంలో భాగంగా అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఏ అర్జీ బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్ళకుండా, రీ ఓపెన్ కు తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ఈ నెల 28న జరుగు జగనన్న విద్యాదీవెన కార్యక్రమానికి సంబంధించి ఈ కేవైసి 87 శాతం మాత్రమే పూర్తి అయినదని, దీన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయల ద్వారా అందిస్తున్న సేవలకు సంబంధించి ప్రభుత్వ అధికారులందరూ పబ్లిక్ టెలిగ్రాం యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ పురోగతిలో వెనుకబడిన మండలాలు పురోగతిని సాధించాలన్నారు. ఈ సమావేశంలో పిఆర్, ఆర్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, శంకర్ బాబు, డ్వామా పిడి గంగా భవానీ, సిపిఓ ఉమాదేవి, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో కేంద్ర బృందం తనిఖీలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని జక్కదొన గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణ మంత్రిత్వశాఖ ద్వారా ఇద్దరు సభ్యులతో కూడిన బృందం సోమవారం తనిఖీలు చేపట్టింది.ఈ క్రమంలో జక్కదన లోని జడ్.పి.హై.స్కూల్ ,అంగన్వాడీ స్కూల్ ,యెస్.డబ్ల్యు.పి.సి.షెడ్, ఎస్సి.ఎస్టీ.గ్రామాలను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు.వీటిపై పలు సూచనలు చేయడం జరిగింది. తడి పొడి చెత్త సేకరణను ,వర్మీ తయారీ విధానాన్ని పరిశీలించారు.పరిశీలన నివేదిక పై అధికారులకు పంపుతామన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం తో పాటు ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తం,స్థానిక సర్పంచ్ కావేరి, పంచాయతీ కార్యదర్శి బాల సుబ్రమణ్యం,వై బాబు,మహిళా పోలీస్ కె శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

ఐఐఐటిలో కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విజయదుందుబి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10 వ తరగతి విద్యార్థులు మిత్రతేజ సాయి, నూజివీడు లో ఐఐఐటి సీటు ఇది వరకే సాధించగా, 3 వ జాబితాలో సీట్లు సాధించిన నిహాన్ (556 మార్కులు) తేజ శ్రీ (523 మార్కులు), ను పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు గాలి సురేష్, ఉపాధ్యక్షులు శ్రీ హరి, పంచాయతీ సర్పంచ్ భాషా మసూద్ లు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రమణా రెడ్డి ని ఉపాధ్యాయులు ను మరియు సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల సాధించిన ఈ ఘనతను ఇదే విధంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఘనంగా నాగల అమ్మవారి జాతర

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరం 15 వ డివిజన్ పాత ప్రశాంత నగర్ కాలనీలో వెలసియుండు శ్రీ నాగాలమ్మ వారి జాతర గత మూడు రోజులుగా నాగాలమ్మ గుడి కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు నాగలమ్మ అమ్మవారికి అమ్మిలి, రెండవ రోజు నాగాలమ్మ పొంగళ్ళు, మూడో రోజు నాగాల అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు శ్రీ నాగాలమ్మ గుడి జాతర కమిటీ నిర్వాహకులు ఎస్. విజయలక్ష్మి ,జమున, నాగరత్నమ్మ, దేవి, శారద, వసంత, ప్రేమ, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

బిఎస్పి జిల్లా అధ్యక్షులుగా పి. సురేంద్రబాబు

విశాలాంధ్ర - ఐరాల : బహుజన సమాజ్ పార్టీ చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న ఐరాల మండలం మొరుం పల్లి గ్రామానికి చెందిన పి. బాబు ను చిత్తూరు జిల్లా బిఎస్పి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి .పరంజ్యోతి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి .సురేంద్రబాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని పార్టీ కార్యవర్గానితో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- క్రీడల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని లయన్స్ జిల్లా క్రీడా విభాగం అధ్యక్షులు మహమ్మద్ అలీ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో సోమవారం లయన్స్ క్లబ్ తరఫున క్రీడాకారులకు క్రికెట్ ,వాలీబాల్, టెన్నికాయిట్ క్రీడా సామాగ్రిని వితరణగా అందజేశారు. క్రీడలలో మొత్తం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోకల తాతయ్య, కార్యదర్శి లియోన్ వెంకట సిద్దులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్ కుమార్, లియో క్లబ్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, డైరెక్టర్ కామరాలి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సేవలో ఐఏఎస్ అధికారి రాంగోపాల్

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి కె రామ్ గోపాల్ ఐఏఎస్ కుటుంబ సభ్యులతో కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ పర్యవేక్షకులు రవి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రెసిడెన్షియల్ పాఠశాల తరగతుల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:పులిచెర్ల మండలంనకు మంజూరైన బీసీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు)లోఈ విద్యా సంవత్సరం నుండితరగతులనిర్వహణకుఅవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పులిచెర్ల మండలంలో పర్యటించి పులిచెర్ల మండలం నకు మంజూరు కాబడ్డ మహాత్మ జ్యోతి బా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ను తాత్కాలికంగా ఎంపీడీఓ,తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ అధికారులకు తగు దిశా నిర్దేశం చేశారు. ఈ విద్యాసంవత్సరం లోనే తరగతులు ప్రారంభించేలా తగు చర్యలు చేపట్టాలని,అందుకు అను గుణంగా భవనం ను సిద్ధం చేసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్య లక్ష్మీ , బీసీ వెల్ఫేర్ డిడి రబ్బానీ భాష ని కలెక్టర్ ఆదేశించారు. ఈ గురుకుల పాఠశాలకు శాశ్వత నిర్మాణ భవనాలను నిర్మించేందుకు అవసరమైన స్థలసేకరణ నిమిత్తం కల్లూరులో స్థల పరిశీలన చేశారు. కలెక్టర్.ఈ పర్యటన లో పులిచెర్ల మండలం లో నూతనంగా నిర్మించిన తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయ భవనాలను

జిల్లా కలెక్టర్ పరిశీలించి నూతన భవనంలోనికి తహశీల్దార్ ,ఎంపీడీఓ కార్యాలయాలు మార్పు కావడం ద్వారా పాత ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను గురుకుల పాఠశాల ఏర్పాటుకు తగు మరమ్మతులు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ ముని తుకారాం, వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, సర్పంచ్ రాణి, ఏఎంసి ఉపాధ్యక్షులు నాగరాజ ప్రసాద్ ,తహశీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, వైసిపి నాయకులు నాదముని రెడ్డి ,గోవిందరెడ్డి, లోకనాథ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత కోసమే రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: మహిళా సాధికారత కోసమే రాష్ట్రంలో సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు.సోమవారం మండల పరిధిలోని కొల్లడం గ్రామంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన,ఎంపీటీసీ సెల్వి రమణ ఆధ్వర్యంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ ఏఎంసి చైర్మన్ బాలాజీ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ మహిళలు లక్షాధికారులు కావాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు.ముఖ్యంగా ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేర్లతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.సంక్షేమ పథకాల అమలు ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఆశయమన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారుల బృందంతో కలిసి కొల్లడం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ క్రమంలో ఎంపిటిసి సెల్వి రమణ ఆధ్వర్యంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు గజమాలతో సత్కరించారు.అనంతరం అధికార బృందంతో కలిసి ఇంటింటికి వెళ్ళినప్పుడు మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు పూల వర్షం కురిపించి కర్పూర హారతులతో పాటు దిష్టి తీసి కొబ్బరికాయలు కొట్టారు.ఈ క్రమంలో ప్రతి ఇంట సంక్షేమ పథకాల అమలు ద్వారా అందుతున్న లబ్ధిని ఆరా తీశారు.సంబంధిత వాలంటీర్లు సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను చదివి వినిపించారు.గడపగడపలో గ్రామ వాలంటీర్ ఒకరు గైరాజరు కావడంతో దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే తక్షణమే గ్రామ వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి,ఎంపిటిసి బాలయ్య, సర్పంచులు రూబెన్, గోవిందస్వామి,శేఖర్,వైఎస్ఆర్సిపి నాయకులు రాబిన్,రాబర్ట్,శ్రీధర్ రెడ్డి,టెంకాయలకిష్టయ్య, తహసిల్దార్ షేక్ జరీనా,ఎంఈఓ రవి,ఎంఈఓ2 ఉష,వీఆర్వో నీరేష్ కుమార్, వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం స్వర్ణలత,సీసీ పయని,ఉపాధి ఏపీవో కృష్ణయ్య, వ్యవసాయ శాఖ మురళి,ఐసిడిఎస్ సూపర్వైజర్ శిల్ప, పంచాయతీ సెక్రెటరీ ప్రకాష్,పలువురు మహిళా పోలీసులు,గ్రామ వాలంటీర్లు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా గుణశేఖర్

విశాలాంధ్ర-వెదురుకుప్పం:లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులు గా సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ సోమవారం ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడం పట్ల సామాజిక బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకుంటామన్నారు. సామజిక సేవలు అందించడానికి లైన్స్ క్లబ్ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి నరసింహారెడ్డి, ట్రెజరర్గా పురుషోత్తం రెడ్డి, వైస్ ప్రెసిడెంట్గా యుగంధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా దయాకర్ రెడ్డి, డైరెక్టర్గా కిరణ్ యాదవ్,వెంకటరమణారెడ్డి ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్ రామచంద్రారెడ్డి, ఫాస్ట్ గవర్నర్ భక్తవత్సల రెడ్డి, ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ చంద్ర హెచ్ రెడ్డి ,సెకండ్ డిస్టిక్ గవర్నర్ అశ్వత్ నారాయణ, రాజారెడ్డి పేట ధనంజయ రెడ్డి సభ్యులు పాల్గొనడం జరిగింది.

చిత్తూరులో దొంగల బీభత్సం మూడు ఇళ్ళలో చోరీ



పెళ్లి ఇంటిపై పడ్డ దొంగలు

విశాలాంధ్ర- చిత్తూరు : చిత్తూరులో దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకేసారి మూడు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు . జిల్లా ఎస్పీ బంగ్లాకు సమీపంలో ఉన్న రెండు ఇళ్లలో చోరీ జరగగా మరో ప్రాంతంలో ఉన్న ఇంటిలో దొంగలు చొరబడ్డారు. ఇందులో పెళ్లి కోసం ఇల్లు తాళం వేసుకుని వెళ్ళిన ఇంటిపై దొంగలు పడి దోచుకెళ్లారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు నగర సమీపంలోని ఎస్పీ బంగ్లా కు కూత వేటు దూరంలో బాలాజీ , అంజనా దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి తన కుమార్తె ఇంటికి అంజన బయలుదేరింది. ఇదే అదునుగా భావించిన దుండగులు ఆ ఇంటి పై చొరబడ్డారు. బీరువా తలుపులు పగలగొట్టారు. బీరువాలో ఉన్న రెండు న్నర సవరణల బంగారు నగలు , ఐదువేల నగదు తీసుకెళ్లారు. అలాగే వీరి ఇంటి సమీపంలో తాళం వేసి ఉన్న శాంతి అనే ఇంటిపై అదే దుండగులు చొరపడ్డారు ఇంటిలోని బీరువాలో ఉన్న పదివేల నగదును తీసుకుని వెళ్లారు. అలాగే నగరంలోని గంగనపల్లిలో నివాసముంటున్న అరుంధతి తన కుమారుడు హేమంత్ వివాహం చిత్తూరు నగరంలోని మురుకంబట్టులో కళ్యాణమండపంలో సోమవారం ముహూర్తం ఉంది. దీంతో ఇంటికి తాళం వేసి ఆదివారం సాయంత్రమే వాళ్ళు బయలుదేరారు. ఈ నేపథ్యంలో తాళవేసిన ఇంటికి లోపలికి దొంగలు చొరబడి బీరువా తలుపులు పగలగొట్టారు. బీరువాలో ఉన్న 58 గ్రాముల బంగారు నగలు ఇతర వెండి ఆభరణాలు , కొంత నగదు తీసుకెళ్లారు. ఇలా ఒకేరోజు మూడేళ్లపై దొంగలు దోచుకెళ్లారు. క్లూస్ టీం ద్వారా దొంగతనం జరిగిన మూడు ఇళ్లలో దుండగుల వేలి ముద్రలను సేకరించారు. ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ బంగ్లా సమీపం లోనే ఒకేసారి రెండు ఇళ్లలో చోరీ జరగడం పై పోలీసుల నిఘా పై విమర్శలు వస్తున్నాయి. చిత్తూరు వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదు కాగా మరో కేసు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదయింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని జిల్లాలో పనిచేయు గ్రీన్ అంబాసిడర్లు క్లాత్ మిత్ర కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ఆ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి. కోదండయ్య మాట్లాడుతూ పంచాయతి గ్రామాల్లో పారిశుద్ధ పనులు చేస్తూ గ్రామానికి శుభ్రపరిచే దుమ్ము ధూళిలో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు సక్రమంగాచెల్లించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి పట్టణ నాయ కులు వేలన్ ,భాషమురళి గ్రీన్ అంబాసిడర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రన్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం పళని,సెల్వం దేశాప్ప,సహాయ కార్యదర్శి రవి గిరి ఎలుమలై నగరి మండల అధ్యక్ష కార్యదర్శులు కుమార్,రవి, జోసఫ్, నాగభూషణం, పున్యమని, ఆనంద్,యేసు కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

అఖిలపక్షరౌండ్ టేబుల్ సమావేశంలో

దళిత హక్కుల పోరాట సమితి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు డిజన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణం అంబేద్కర్ భవన్లో సమావేశం నిర్వహించారు 22వ తేదీ ఎస్పీ కలెక్టర్ కలుస్తున్నామని గురువారం నిరసన దీక్ష చేపడతామని 28వ తేదీ ముఖ్యమంత్రి వినతి పత్రం ఇస్తామని పుత్తూరు మండల పరిధిలోని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నాయకులు మాట్లాడుతూ 3 వతేదీ చలో రామకృష్ణాపురం పోలచ్చమ్మ గుడికి వెళ్తామని సమావేశంలో నిర్ణయించారు. ఈసమావేశంలో దళితక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజ్ మాట్లాడుతూ దళితులపై వివక్ష ఆలయంలోకి రాకుండా అడ్డగింత- గుడికి తాళం వేసిన పూజారి అగ్రవర్ణ పెద్దలు గుడి బయట మొక్కులు చెల్లించి నిరసన వ్యక్తం చేసిన దళితులు గుడికి తాళం వేసిన ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలనితెలిపారుఆధునిక యుగంలోనూ అంటరానితనం ఏదో ఒక రూపంలో కనిపిస్తుంది అని దళితులపై వేధింపులు నేటికి కొనసాగుతున్నాయి. రామకృష్ణాపురం దళితులు గుడికి వెళ్లకుండా అడ్డుకున్న అగ్ర కులస్తుల పెత్తందారు విధానాన్ని మానుకోవాలని రాజ్యాంగం అందరికీ సమానమైనటువంటి హక్కులు కల్పించాలని భవిష్యత్తులో పోరాటానికి మా పార్టీ అండగా ఉంటుందని తెలిపారువి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు రమేష్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కుప్పయ్య,సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ వెంకటేష్, బీఎస్పీ పార్టీ సత్య నియోజకవర్గ ఇన్చార్జి ధనంజయ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడ జరగకూడదని ఎస్సీ ఎస్టీ అట్రస్ సిటీ కేసును పట్టిష్టంగా అమలు చేయాలని ఈ ప్రభుత్వం వచ్చిన 28 దళిత స్కీమ్స్ రద్దు చేయబడిందని ఎస్సీ కార్పొరేషన్ రద్దు చేసిందని తెలిపారు.అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదని రోజురోజుకు దళితులమీదదాడులుజరుగుతున్న ఇలాంటి కులవంచతో గుడికి రానివ్వకుండా చేస్తున్న ప్రజాప్రతినిధులు నోరు మెదపడం లేదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు రమేష్ గజపతి మురుగ నాదమునే రవి గీత రుక్కు హరికృష్ణ పరిమళ కుమారి మంజుల విజయ్ లోకేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన మంత్రి రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు జరుగుతున్నాయి. దీనికి ప్రజలే ప్రత్యక్ష సాక్షులు మంత్రి ఆర్.కె.రోజ అన్నారు. నగరి మండలం మిట్టపాలెం పంచాయతీ నందు నూతనంగా రూ.40.00 లక్షల వ్యయంతో నిర్మించిన "సచివాలయ భవనము" 21.80 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనం మరియు 20.08 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం భవనములను సోమవారం ఉదయం నగరి నియోజకవర్గ శాసన సభ్యురాలు, రాష్ట్ర మంత్రి రోజా ప్రారంభించారు. ఈ ప్రభుత్వ భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛభారత్ క్రింద 03.00 లక్షల రూపాయల వ్యయంతో మరుగుదొడ్లు మరియూ 02.50 లక్షల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరు మోటరు పైప్ లైన్లను ఏర్పాటు చేసి వాటిని కూడా ఈరోజు మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు ఒకే చోట సుమారు 87.50 లక్షల రూపాయలతో ప్రభుత్వ భవనాలను నిర్మించి ఒకేసారి ప్రారంభించడం విశేషం ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ భవనాలు నిర్మించి, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత సి.యం వై.ఎస్.జగన్మోహనరెడ్డి దక్కుతుందని అన్నారు. అసలు ఇలాంటి అభివృద్ధి పనులు చేయాలని ఏనాడైనా చంద్రబాబుకి అనిపించిందా అని ప్రశ్నించారు. నగరి నియోజక వర్గంలో కూడా గతంలో ఎన్నడూ జరగని విదంగా ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టామని ప్రజలే దానికి ప్రత్యక్ష సాక్షులని అన్నారు ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోరుగా లింప్ స్కిన్ డిసీస్ టీకాలు

విశాలాంధ్ర - గుడిపాల : మండలం లోని బొమ్మసముద్రం గ్రామా పంచాయితి పశు వైద్య అధికారి డా. రవి తేజ గారి అధ్వర్యం లో లింప్ స్కిన్ డిసీస్ కు సంబదించిన టీకాను ఉచితంగా బొమ్మసముద్రం గ్రామా పంచాయితి లో అన్ని పశువులకు, గోపాల మిత్ర కిషోర్ మరియు జోష్న సహాయంతో టీకాను వేయటం జరిగింది, ఈ సందర్భంగా వైద్య అధికారి డా. రవి తేజ మాట్లాడుతూ ప్రజలు అందరు తమరి యొక్క పశువులకు విధిగా టీకాలను వేయించుకోవాలిసిందిగా కోరారు.

మండలంలో ఆగని గజారాజుల దాడులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మగారి పల్లి, పొలికి మాకుల పల్లి, ఎర్ర గుంతల పల్లి ల లో గల సుమారు 15 ఎకరాల లో గల వరి, టొమోటో, వేరుశెనగ, కొబ్బరి చెట్లు పంటలపై ఏనుగుల గుంపు దాడులు జరుగుచున్నాయి. ప్రస్తుతం ఉన్న రేట్లలో టొమోటో రైతులకు లక్షల్లో నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దినకర ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక స్కంద పుష్కరణి వద్ద కాంగ్రెస్ పార్టీ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు అడ్వకేట్ మనికృష్ణ , కిసాన్ సెల్ స్పోక్స్ పర్సన్ బండ్ల సుబ్బారాయులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి చేయలేక ప్రభుత్వాలు చేతులెత్తేసి ప్రైవేటీకరణ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాయ్, తారా సింగ్, గౌతమ్, ప్రిన్స్, పాలసముద్రం మండల ప్రెసిడెంట్ పుష్ప రాజ్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఊరేగింపులో గురుసాల కిషన్ చంద్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని దేవలంపేట పంచాయితీ బొమ్మయ్య పల్లి లో మహాభారత ఉత్సవాల్లో భాగంగా ద్రౌపది అమ్మవారి ఊరేగింపు లో టిడిపి నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా యువతతో కలిసి వాయిద్యాలతో చిందులేశారు.అమ్మవారికి కాను కలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భాను, చంద్ర, శీను, పైని,పవన్,కుపేంద్ర రెడ్డి,కుమార్, జిన్నా, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు:- పులిచెర్ల మండలం బందారు వారి పల్లె పంచాయితీ కురవపల్లె శ్రీ కోదండ రామాలయంలో సోమవారం నూతన విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం వేడుకలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అత్యంత వైభవంగా నిర్వహించారు. మంత్రి కుంబాభిషేకం ఉత్సవాలలో పాల్గొని అభిషేకాలు,పూజలు చేశారు.ఆలయంలో ఉదయం ప్రాణ ప్రతిష్టాపన, సుదర్శన హోమం ,అభిషేకం, గ్రామం తరపున పూర్ణ హారతి, కలశ పూజ మంత్ర పుష్పాలతో నిర్వహించారు. అనంతరం మహా కుంభాభిషేకం నిర్వహించి గోపూజ అర్చన చతుర్వేద పారాయణం వేదమంత్రాలతో నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చారు. రాత్రి సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు, అనంత కుమార్ ఆచార్యులు, మంజునాథ దీక్షితులు, మల్లేష్ భరద్వాజ్ వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీలు ఈశ్వరి గోవర్ధన్ , కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, సర్పంచు నాగరాణి,భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనీఖీ

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం వెంకట దాసరపల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సోమవారం క్వాలిటీ కంట్రోలర్ అధికారి ఆనంద రెడ్డి పరిశీలించారు. ఉపాధిలో చేపట్టిన చెరువు పనులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పనులు నాణ్యతగా ఉండాలని నిబంధనల మేరకే చేపట్టాలని అన్నారు. ఈయన వెంట ఏపిఓ షోకత్ ఆలీ, ఈసి కృష్ణయ్య ,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని చిన్న కొండ మారి గ్రామంలో సోమవారం మదనపల్లి లైన్స్ క్లబ్ వారిచే చౌడేపల్లి పశువైద్యాధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు గ్రామంలో 180 పశు వులకు ముడత చర్మవ్యాధి రాకుండా టీకాలు వేశారు మరియు ప్రథమ చికిత్సలు దూడలకు నట్టాల నివారణ మందు పంపిణీ చేశారు పశువులకు ఈగలు దోమలు నివారణ కోసం బూటాక్స్ స్ప్రే చేశారు గర్భకోశ వ్యాధులు నివారణ కోసం మందులు పంపిణీ చేశారు పాడి పశువులకు మినరల్ మిక్చర్ కాల్షియం పౌడర్ కాల్షియం బోలస్ రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోవర్ధన్ ప్రతాప్ రెడ్డి హరిత మణికుమార్ రెడ్డి ప్రసాద్ బాలాజీ పాల్గొన్నారు మదనపల్లి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్ సుబ్బారెడ్డి సెక్రటరీ కరుణాకర్ రెడ్డి దేశాయ్ జయదేవ రెడ్డి వి సునీల్ ట్రెజరర్ గా వ్యవహరిస్తున్నారు పాడి రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ అర్చకుడు శివైక్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అర్చకునిగా విధులు నిర్వర్తించే శ్రీపాదరావు (47) గుండె పోటుతో సోమవారం శివైక్యం చెందారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బంగారమ్మకాలనీలో నివాసం ఉండే శ్రీపాదరావు 2007వ సంవత్సరంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పరిచారకునిగా విధుల్లో చేరారు. ఆ తరువాత పదోన్నతిపై ప్రస్తుతం ఇదే ఆలయంలో అర్చకునిగా విధులు నిర్వర్తించే వారు. ఈయన ఆదివారం కూడా విధులకు హాజరయ్యారు. ఈ సమయంలో ఇతనికి వెక్కిళ్లు రావడంతో శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ వైద్యుని వద్దకు వెళ్లారు. ఆయన ప్రథమ చికిత్స చేసి... మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు వెళ్లాలని సూచించారు. అయితే హైదరాబాదులో తమకు తెలిసిన మంచి వైద్యులు ఉన్నారని... అక్కడకు వెళ్లి వైద్యం చేయించుకుంటామని చెప్పారు. సోమవారం హైదరాబాదుకు వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకుంటుండగా అంతలోనే శ్రీపాదరావుకు గుండె పోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతనిని శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్రీపాదరావు మృతితో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శ్రీపాదరావు చాలా మంచి వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియచేశారు. వారికుటుంబసభ్యులకుప్రగాఢసానుభూతితెలియచేశారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

- న్యాయమూర్తి కరుణ కుమార్



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: వచ్చే నెల 9వ తేదీ శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఐ. కరుణ కుమార్ కోరారు. శ్రీకాళహస్తి న్యాయస్థానం సముదాయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కరుణకుమార్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీమార్గమే రాజ మార్గంగా ఎన్నుకొని ఎక్కువ కేసులని పరిష్కరించడానికి దోహద పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, రెవిన్యూ, పోలీస్, ఎంపీడీవో, సీడీపీవో, రవాణా, అగ్నిమాపక, అటవీశాఖ, కార్మికశాఖ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణా అడ్డుకోండి

----- తహసీల్దారుకు ఇనగలూరు వాసుల వినతి -----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు చెరువులో మట్టి అక్రమ రవాణా అడ్డుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దారు ద్వారకనాథరెడ్డిని కలసి 'స్పందన'లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇనగలూరు చెరువు నుంచి ఇటుక బట్టీల కోసం నాలుగు ట్రాక్టర్లతో మట్టి అక్రమంగా తరలిస్తున్నారన్నారు. వీరు ఒక్కో ట్రాక్టరు రూ.800వంతున విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ మట్టి అక్రమ రవాణాలో ఇనగలూరుకు చెందిన చెలికం నాగరాజురెడ్డి, జగ్గరాజుపల్లెకు చెందిన హనుమంతు, ముసలిపేటి మణి, కుక్క సురేష్ బాబు అనే వారు కీలక పాత్ర పోషిస్తున్నారని వారు ఆరోపించారు. మట్టి అక్రమ రవాణాను గ్రామ రైతులు అడ్డుకున్నప్పటికీ వారు ఖాతరు చేయడం లేదన్నారు. ఇనగలూరు గ్రామం వెంకటగిరికి దగ్గరగా ఉన్నందున అక్కడకు తీసుకెళ్లి మట్టి విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు. మట్టి అక్రమ రవాణా అడ్డుకోక పోతే ఇనగలూరులో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమవు తుందని వారు హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చెలికం పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ రామయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు చెలికం శ్రీనివా సులురెడ్డి, ఉప సర్పంచ్ జె.నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆద్యంతం ఆసక్తికరంగా అష్టావధానం

విశాలాంధ్ర - తిరుపతి: ఏ భాషకు లేని అవధాన ప్రక్రియ తెలుగు భాష స్వంతమని జాతి మనుగడకు భాషే జీవనాధారమని మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రమణ్యం అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక యద్రావారిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన, తెలుగు పండితులు గండుపల్లి గోవిందయ్య నిర్వహణలో శతావధాని ఆముదాల మురళి అష్టావధానం జరిగింది. ఈ సందర్భంగా పృచ్ఛకులు తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు, స్థానికత అంశాలపై వర్ణనాత్మక ప్రశ్నలకు అవధాని ఆసక్తికర సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సంధానకర్తగా మన్నవ గంగాధర ప్రసాద్ వ్యవహరించగా మండల విద్యాశాఖ అధికారి 2 సతీష్ బాబు, పృచ్ఛకులుగా గోవిందయ్య, దేవానంద రెడ్డి, యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న,గురుదేవ్, జగదీష్ ప్రసాద్, చిన్న ఎర్రయ్య, రంగయ్య పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పరిసర పాఠశాలల పిల్లలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే ఈరోజు శుభోదయ సూక్తులు పుస్తకావిష్కరణ కవి, రచయిత తెలుగు ఉపాధ్యాయులు గండుపల్లి గోవిందయ్య రాసినశుభోదయసూక్తులు పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరణ చేశారు.

ముక్కంటి ఆలయంలో భయం భయం

----- ఎనిమిది రోజుల్లో ముగ్గురు మృతి -----

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళ హస్తీశ్వర ఆలయంలో ఉద్యోగులు క్షణం క్షణం భయం గుప్పిట్లో కాలం గడుపుతున్నారు. ఏ సమయానికి ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఎనిమిది రోజుల వ్యవధిలో ముగ్గురు మృత్యువాత పడటమే. ఇలా చనిపోయిన వారిలో ఇద్దరు రెగ్యులరు ఉద్యోగులు... ఒక ఒప్పంద (బదులు) ఉద్యోగి ఉన్నారు. ఈ దఫా ఎవరి వంతు వస్తుందోనని ఆలయ ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే.శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శానిటరీ విభాగంలో ఒప్పంద ప్రాతిపదికన పని చేసే బదులు ఉద్యోగి నరేంద్ర (35) ఈ నెల 14వ తేదీ సోమవారం ఆలయం లోపల కాలభైరవ స్వామి వద్ద విద్యుత్ ఘాతంతో దుర్మరణం చెందారు. ఆ తరువాత అదే విభాగంలో ఇన్ స్పెక్టరుగా పనిచేస్తున్న రఘునాథరెడ్డి ఈ నెల 18వ తేదీ శుక్రవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మం డలం పరిధిలోని రోళ్లమడుగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఇపుడు శ్రీకాళహస్తీశ్వర ఆల యంలో అర్చకునిగా విధులు నిర్వర్తించే శ్రీపాదరావు గుండె పోటుతో శివైక్యం చెందారు. ఎనిమిది రోజుల వ్యవధిలోనే ముగ్గురు ఆలయ ఉద్యోగులు మృతి చెందడంతో మిగిలిన వారు ఆందోళనకు గురవు తున్నారు. నరేంద్ర మరణం తరువాత ఆలయంలో సంప్రోక్షణ చేయాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు స్వయంగా ఓ ఆలయ అధికారికి సూచించారు. అందుకు ఆయన సరే అన్నారు. అయితే ఏ కార ణంగానో సంప్రోక్షణ చేయిం చలేదు. సంప్రోక్షణ చేస్తే నరేంద్ర ఆలయంలో చనిపో యారని భక్తులు భావిస్తారని... అందుకోసం చేయకూడదని ఓ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఈ సంఘటన తరువాత మరో ఇద్దరు ఆలయ ఉద్యోగులు మరణించడంతో ఆలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఆలయంలో ఏదో శని ఆవరించిందని... శాంతి పూజలు చేయక పోతే మరిన్ని సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. ఇందులో ఎంత వాస్తవం ఉందో ముక్కంటికే ఎరుక. అధికారులు ఇకనైనా స్పందించి ముక్కంటి ఆలయంలో శాంతి పూజలు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

సామాను శ్రీధర్ రెడ్డి దాతృత్వం

కనికలమ్మ ఆలయ అభివృద్ధికి రూ.1.30లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, పేదల పెన్నిధి సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ఎస్ఆర్) మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో అరవ కొత్తూరు సమీపంలో వెలసిన కనికలమ్మ ఆలయం వద్ద తాగునీటిల బోరు నిర్వహణకు సామాను శ్రీధర్ రెడ్డి సోమవారం రూ.1 .30లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరించారు. వీరు దాత సామాను శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... సామాను శ్రీధర్ రెడ్డి గతంలో కూడా కనికలమ్మ ఆలయ అభివృద్ధికి 50 బస్తాలు సిమెంటు వితరణగా ఇచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. కనికలమ్మ ఆలయ అభివృద్ధి తనవంతు చేయూత నిస్తున్న ఎస్ఎస్ఆర్ కు అమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ యువవతనేతహరీష్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో కళ్యాణం మహోత్సవం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట లోని మహదేవయ్య నగరంలో వేలసి ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు సోమవారం వేద పండితులచే కళ్యాణ మహోత్సవాన్ని చిట్టేటి పెరుమాళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంగ రంగ వైభవంగా కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. మహిళల అత్యధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బట్టా సుబ్రమణ్యం, నులేటి రమణయ్య, కేశవలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌కెఆర్ కుమారుని వివాహ వేడుకల్లో నేదురమల్లి

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి పట్టణానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు లక్కమనేని కోటేశ్వరరావు కుమారుడు యొక్క రిసెప్షన్ ను కళ్యాణమండపంలో ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ లో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించిన.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి.

తృణధాన్యాలతో (మిల్లెట్స్)తో ఆరోగ్యకరమైన కేకులు

విశాలాంధ్ర-తిరుపతి : కుకీస్ తయారీ విధానంపై మహిళలకు అఖిల భారత మహిళా వ్యాపారవేత్తల సమాఖ్య ఆధ్వర్య ములో, తిరుపతి మరి యు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారముతో రెండు రోజులు ఎమ్మార్ పల్లి టేకర్స్ బై బాన్స్ నందు శిక్షణా కార్యక్ర మము లో ముఖ్య అతిదిగా తిరుపతి మేయర్ డా.శిరీషా పాల్గొన్ని అత్యు న్నత పోషకవిలువలు గల మిల్లెట్స్ అందరికి ఆరోగ్యానికి మంచిదని ముఖ్యముగా పిల్లలు వారికి నచ్చిన శారీరక శ్రమ కలిగిన ఆటలు వంటివి అలవరుచుకోవాలని, మంచి సమతుల్యత కలిగిన ఆహారాన్ని తీసుకో వాలని ఈ యొక్క కార్యక్రమము అందుకు దోహదపడుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత మహిళా వ్యాపారవేత్తల సమాఖ్య అధ్యక్షులు రాధిక కార్యదర్శి అవర్ణ, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్య కులు కె.వి. చౌదరి, తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.మో హన్ కుమార్ రాజు, కార్యదర్శి వాసుదేవన్, పి.మధుసూధన్ రావు, తిరుపతి లోని ఔత్సాహిక మహిళలు 102 మంది వరకు పాల్గొన్నారు.

రేపు భగవాన్ వెంకయ్యస్వామి 23వ ఆరాధనోత్సవం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణ శివారులో రామచంద్రాపురం వద్ద వెలసిన భగవాన్ వెంకయ్యస్వామి 23వ ఆరాధనోత్సవం ఈ నెల 23వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు పీజే చంద్రయ్య శెట్టి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరాధనోత్సవాలలో భాగం గా ఉదయం 9గంటలకు ఇందుకుమార్ శర్మచే వెంకయ్యస్వామికి షోడా భిషేకం, పూజలు చేస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు అన్న వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు ఈ పూజల్లో పాల్గొని విజయవంతం చేయాలని చంద్రయ్యశెట్టి కోరారు.

భూమి కోసం 15ఏళ్ల పాటు అలుపెరుగని పోరాడి

తుదిశ్వాస విడిచిన వికలాంగుడు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : జీవనోపాధి కోసం వికలాంగుల కోటా కింద ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకలలోని తనకు ఇచ్చిన భూమిని రెవెన్యూ అధికారులు కాసుల కోసం కక్కుర్తి తో కిరికిరి చేసి సంపన్నులకు ఇచ్చి . తనకు మాత్రం సాగుకి పనికిరాని శుద్ధమట్టి నేల గల భూ మిని కేటాయించారు అంటూ దాదాపు 15 ఏళ్ల పాటు కాళ్ళు లేకపోయినా. మండుటేం డలను సైతం లెక్క చేయకుండా కాళ్ళు ఈడ్చుకుంటు స్థానిక రెవెన్యూ కార్యాలయానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యాలయాలకి తిరుపతి ఆర్డీవో కార్యాలయానికి సుదీర్ఘంగా ప్రదక్షణలు చేసి పోరాడి పోరాడి చివరకు బతుకు పోరాటంలో ఓడి... ఆదివారం సాయంత్రం తుది శ్వాస విడిచాడు వరదయ్య పాలెంనకు చెందిన వికలాంగుడు వరదరాజులు (56)వరదయ్యపాలెంకి చెందిన వరదరాజు పుట్టుక తోనే కాళ్ళు లేకుండా వికలాంగుడు గా పుట్టాడు. జీవనోపాధి కోసం స్థానిక ఆర్టీసీబస్టాండ్ వద్ద గల మరుగుదొడ్ల నిర్వహణతో చాలీ చాలని ఆదాయంతో తనను నమ్ముకున్న వృద్ధురాలు అయిన తల్లిని పోషిస్తున్నాడు.తన దయనీయ పరిస్థితిని నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ కు విన్నవించగ. మానవతా దృక్పథంతో కలెక్టర్ స్పందించి వికలాంగకోటాలో జీవనోపాధి కోసం భూ పంపిణీ చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు కురుంజలం రెవెన్యూలో రెండెకరాల సాగుభూమిని పంపిణీ చేశారు. తనకు సాగు భూమిని ఒకటి చూపించి. పట్టాదారు పాసుపుస్తకాలులో సాగుకు పనికి రాని రాళ్ళురెప్పలుతో గులకరాళ్లు గల శుద్ధ మట్టి నేలను నమోదు చేశారు. సాగుకు పనికిరాని భూమి తనకెందుకు అంటూ.. నాకు కేటాయించిన భూమిని తనకు కేటాయించాలని 15యేళ్లు కాళ్ళు లేకనే కాళ్ళు ఈడ్చుకుంటూ చిత్తూరు తిరుపతి వరదయ్య పాలెం లోని ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగి అధికారులను వేడుకున్న ఫలితం లేకపోయింది. చూస్తాం చేస్తాం వంటి హామీలతో అధికా రులు మారారే తప్ప అతని సమస్యను ఏ ఒక్కరూ పరిష్కరించ లేకపో యారు. చివరకు ఆదివారం సాయంత్రం హఠాన్మరణంతో ఈ పాడులోకం విడిచి వెళ్ళిపోయాడు.అతని మృతితో ఒంటరిగా ఉన్న తల్లికి సాయం చేసి ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించండి



విశాలాంధ్ర - చంద్రగిరి: శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న యువత పారిశ్రామి కవేత్తలుగా ఎదగడమే కాకుండా తన తోటి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇందుకు ఆలడుగు మురళిధర్ ను స్ఫూర్తిదాయకంగా తీసుకోవచ్చని చెప్పవచ్చు. ఆయన పుట్టింది గ్రామీణ ప్రాంతం, చదివింది చిరుపాటి చదువులు. అయినా ఆయన సంకల్పం పదిమందికి ఉద్యోగం కల్పించాలన్న దృఢ సంకల్పంతో మురళీధర్ గొప్ప పారిశ్రామిక వేత్తగా ఎదిగారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొంటేనే ఏదైనా సాధించవచ్చు అని మురళీధర్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రామిరెడ్డి పల్లి పంచాయతీ దిగువ కూచివారి పల్లి గ్రామానికి చెందిన సాధారణ కోపరేటివ్ సెక్టార్ ఉద్యోగి అయిన లేట్ పి.బాలసుబ్రమణ్యం పి.రాణి ప్రథమ కుమారుడు పిఎస్ మురళీ ధర్. తన తండ్రి పి. బాలసుబ్రమణ్యం శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ సెక్టార్లో చిరు ఉద్యోగిగా ఉండి అతి తక్కువ జీతభత్యములతో కుటుంబ భారాన్ని మోసేవారని తన అమ్మ చీరలు పాల వ్యాపారం చేసి తన నాన్నకు చేదోడు వాదోడుగా ఉండేదని ఇది చూసి తనకు చిన్నతనంలోనే వ్యాపారంలో స్థిరపడాలని బలమైన కోరిక ఏర్పడినట్లు ఆయన తెలిపారు. కానీ కుటుంబ పరిస్థితులు, చదువులో వెనక బడటం వల్ల పదవ తరగతిలో ఫెయిల్ అయి తరువాత అతి కష్టం మీద ఐటిఐ డీజిల్ మెకానిజమ్ లో పాస్ అయినట్లు తెలిపారు.లి తన పద్దెనిమిదవ ఏట సెక్యూరిటీ గార్డ్ గా డోర్ టు డోర్ సేల్స్ మెన్ గా తర్వాత వర్క్ షాప్ లో హెల్పర్ గా పని చేశానని 2001లో మెకానికల్ కాంట్రాక్టర్ వద్ద హెల్పర్ గా చేరడంతో తన ప్రయాణం మొదలైంది అన్నారు. అక్కడి నుంచి హెల్పర్ కలాసి రిగర్ అసిస్టెంట్ ట్విట్టర్ స్విట్టర్ మిల్ రైట్ ఫిట్టర్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహించి 2006లో సబ్ కాంట్రాక్టర్ స్థాయికి ఎదిగానన్నారు. 2007వ సంవత్సరంలో భారత్ ఇంజనీరింగ్ వర్క్స్ అనే సర్వీస్ ప్రొవైడెడ్ ఫర్మ్ నెలకొల్పి మెకానికల్ కాంట్రాక్టర్ వర్క్ చేశానని కానీ నాలో ఏదో వెలితి నన్ను ఎప్పుడు ప్రశ్నిస్తూ ఉండేదని పారిశ్రామికవేత్తగా ఎదగాలనే కోరిక బలీయంగా ఉండేదన్నారు.లి 2014 సంవత్సరంలో అద్భుతమైన దార్శినికత కలిగిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే 2015-20 20వ సంవత్సరం ఇండస్ట్రియల్ పాలసీ రిలీజ్ చేసి యువత పారిశ్రామికంగా ఎదగాలని యువతలో ఆలోచనలు ఉంటే వారికి తోడ్పాటు అందిస్తుండటం తనని ఎక్కువగా ఆకర్షించిందన్నారు. 2015 వ సంవత్సరంలో పరిశ్రమ నెలకొ ల్పాలని అనుకున్న తరుణంలో చిత్తూరులో మూతపడిన మినీ స్టీల్ రోలింగ్ మిల్ కొనుగోలు చేసి 2016 మార్చి నెల నుంచి పునరుత్పత్తిని ప్రారంభించి అప్పట్లోనే 30 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. 2016 సంవత్సరం మే నెలలో పాలడుగు గ్రూపును ఏర్పాటు చేసి తన సోదరుడు పి.భాస్కర నాయుడు ఎన్నారై మరియు పరిచయస్తులను స్నేహితులను ప్రోత్స హించి పాలడుగు గ్రూపులో భాగస్వామ్యలను చేయటం జరిగిందని ఈ గ్రూపు నుంచి 2016 సంవత్సరం జూన్ లో పాలడుగు స్ట్రక్చరల్ అండ్ రూఫింగ్ ఇండస్ట్రీ కంపెనీ స్థాపించినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టుకు అవస రమైన వనరులైన ఫైనాన్స్ భూమి భవనం యంత్రాలు ఉత్పత్తి మార్కెటింగ్ కు గాను మొట్టమొదట సొంత డబ్బులతో భూమిని కొనుగోలు చేశామన్నారు. యంత్రాల కొనుగోలుకు అడ్వాన్సులు కూడా ఇచ్చా మని కానీ ఈ సంస్థ యొక్క భూమికి అనుమతులు అందకపోవటంతో ఆదిలోనే హంసపాదు ఎదురైనట్లు పేర్కొ న్నారు. 2016 సంవత్సరం నవంబర్ నెలలో అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ సిద్ధార్థ జైన్ ఆధ్వర్యంలో క్రెడిట్ ఫెసిలైజేషన్ మీటింగ్‌లో అప్పటి ముఖ్యమంత్రి ఆశయాల మేరకు సమాజంలో అనేకమంది ఎంఎస్ఎంఇ ఎంటర్ ప్రైన్యూర్ తయారు చేయాలని ఎంఎస్ఎంఇ ఎంటర్ ప్రొన్యూర్ కి భూమి అందు బాటులోకి వస్తుందని తెలయటంతో పాలడుగు గ్రూప్ మరింత ఉత్సా హంతో రెండు చిన్న పరిశ్రమలను మొదలుపెట్టడానికి సన్నాహాలు చేసుకున్నామన్నారు. 2017 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ప్రద్యుమ్న అధ్యక్షతన డీఐసి చిత్తూరు వారితో ఎం ఓ యు చేసుకోవటం జరిగిందని మొత్తం 10.5 కోట్ల పెట్టుబడితో 150 మందికి ఉపాధి కల్పించడానికి రెండు చిన్న పరిశ్రమలు నెలకొల్పటానికి ఏపీఐఐసీ మరియు డిఐసి వారి సహకారంతో రామిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ పార్కులో పిఎస్ఆర్ఐ భూమి కొరకు నమోదు చేసుకోగా 1.3 ఎకరాలను అలాట్ చేయడం జరిగిందన్నారు. దీనికి 2015-2020 ఎంఎస్ఎంఈ మరియు పాలసీ అనుసరించి బిసి-లేడీ ఎంటర్ప్రె న్యూర్ కేటగిరిలో 20 లక్షలు రిబేట్ ఇవ్వటం జరిగింది అన్నారు. మరియు పిటిపిపిఎల్ కొరకు కూడా సహకారం అందిస్తున్న ఏపీఐఐ సి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఉత్పత్తి మరియు పనిచేస్తున్న పరిశ్రమలు.- పాలడుగు ఎంటర్ప్రైజెస్ ప్రై.లిమిటెడ్.- లక్ష్మీ శ్రీనివాస స్టీల్స్- పాలడుగు ట్రేడర్స్ ప్రై.లిమిటెడ్.- పాలడుగు సిమెంట్ బ్లాక్స్. నిర్మాణంలో ఉన్న పరిశ్రమలు- పాలడుగు స్ట్రక్చరల్ అండ్ రూఫింగ్ ఇండస్ట్రీస్ ఏపీఐఐసీ భూమి మంజూరు చేయబడింది.- పాలడుగు పైప్స్ అండ్ ట్యూబ్స్ ప్రై.లిమిటెడ్.వందలాది మంది గ్రామీణ ప్రాంత యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ నిరుద్యోగ యువతకు పాలడగు దేవుడనిపిస్తున్నాడు. ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న పథకాలు, మరియు అందిస్తున్న తోడ్పాటును మన యువతరం అందిపుచ్చుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగి దేశంలో మన రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపి దేశ పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన యువతకు సందేశం ఇచ్చారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



చిరంజీవి సేవా సంఘం వారిచే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణం చిరంజీవి సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా నాలుగోవ కార్యక్రమం ఈరోజు విష్ణు అనే నాలుగేళ్ల బాలుడికి కిడ్నీ ఇన్ఫెక్షన్ వైద్య ఖర్చులకు 25,500 అందించడం జరిగినది. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మా భాష మాట్లాడుతూ మా అన్నయ్య మాకు సేవా స్ఫూర్తి డాక్టర్ పద్మభూషణ్ చిరంజీవి గారి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా గూడూరు కు చెందిన విష్ణు అనే బాబుకి కిడ్నీ ఇన్ఫెక్షన్ వల్ల ఆపరేషన్ కొరకు సుమారు రెండు లక్షల ఖర్చు అవుతుందని బాబు తల్లిదండ్రులకు సాయి తేజ, భాను, మా దృష్టికి తీసుకుని వచ్చారు.ఆర్థిక స్తోమత లేనం దువలన ఆరోగ్యశ్రీ లేనందున వాళ్లకు ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్‌తో వైద్య పరీక్షలు చేసుకుంటూ వచ్చా రు. ప్రస్తుతము వాళ్ళ ఆర్థిక పరిస్థితి బాగాలేనందువలన చిరంజీవి సేవా సంఘాన్ని ఆర్థిక సహా యం కోరారు .మవంతు సాయంగా బాబు ఆపరేషన్ కొరకు చిరంజీవి సేవా సంఘం నుండి 15,500 మరియు శిశు రక్ష హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ పరమేశ్వర్ 10000వేల రూపా యలతో కలిపి మొత్తము 25,500 బాబు తండ్రికి అందజేయడం జరిగింది. అలాగే బాబు త్వరగా కోలుకోవాలని నిండు నూరేళ్లు సంతో షంగా ఆరోగ్యంగా జీవించాలని కోరు కుంటున్నామని మరి యు అడిగిన వెంటనే పదివేల రూపా యలు బాబు కోసం సహాయం చేసిన డాక్టర్ పరమేశ్వరకి చిరంజీవి సేవా సంఘం తరఫున ధన్య వాదాలు మాభాష తెలిపారు.ఈ కార్యక్ర మములో చిరంజీవి సేవాసంఘంహరిబాబు, కోటి, శివకు మార్,రేవంత్, కళ్యాణ్, రామ్‌సాయి, ప్రసాద్,మనోజ్, పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ పరిష్కారం చేయాలి :తాసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఎంతో కాలంగా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమం చేపట్టిందని తాసిల్దార్ భార్గవి పేర్కొన్నారు మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ పరిరక్షణ పథకంపై రెవిన్యూ విఆర్‌ఓలు సచివాలయం వీఆర్వోలుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భార్గవి మాట్లాడుతూ ఫ్రీ రీ సర్వే యాక్టివిటినీ రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా సర్వే సమయంలో అధికారులు చొరవ చూపాలన్నారు, ఆధునిక సాంకేతిక డీజీపీఎస్(డిఫరెన్సియల్ గ్లోబల్ పొజిషన్ సర్వే) పరికరాలతో భూములు సర్వే చేపట్టనున్నట్టు తెలిపారు ఇందులో భాగంగా రైతుల అనుమానాలను రెవెన్యూ అధికారులు నివృత్తి చేస్తారన్నారు రీ సర్వేలో ఉత్పన్నమయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తహసీల్దార్ కార్యాలయంలో విన్నవించుకోవాలన్నారు, ఈ సర్వే ద్వారా అసైన్ మెంట్ భూములు 20 సంవత్సరాల అనుభవం గుర్తించి వారికి న్యాయం జరుగుతుందన్నారు సర్వేలో నిర్లక్ష్యం చేయకుండ సర్వే చేయాలన్నారు ,అనంతరం ఓటరు లిస్టు ప్రక్రియ గడపగడపకు వెళ్లి వందశాతం పూర్తి చేయడం జరిగిందన్నారు, ఓటరు నమోదు చేయడం(6) కాలంలో ఓటర్ నమోదు చేయండి,(7)కాలంలో చనిపోయిన వారు, గ్రామంలో ఉన్న యువత వివాహం చేసుకొనీ వెళ్లినవారు, వలస వెళ్లిన వారిని గుర్తించి తెలుసుకోవచ్చు, (8)కాలంలో మార్పులు చేర్పులు చేసుకోవడం జరుగుతుందన్నారు, ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శివయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య వీఆర్వో లు పాల్గొన్నారు.

గిరిజనుల భవిష్యత్తు కోసం టిడిపి రావాల్సిందే : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గిరిజనుల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి పాలన రావల్సిందేనని సత్యవేడు నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత అన్నారు. మండలంలోని గాజుల పెళ్లూరు పంచాయతీలో సోమవారం తెలుగుదేశం పార్టీ సత్యవేడు ఇన్ చార్జి డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు మావుళ్ళపల్లి సుధాకర్ నాయుడు అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. గాజుల పెళ్లూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తిపై అవగాహన కల్పించారు. 2024లో టిడిపికే పట్టం కట్టాలని కోరారు. మినీ మేనిఫెస్టోలో ప్రకటిం చిన పథకాలు గూర్చి వివరించారు. మహిళలకు భద్రత అయిన భరోసా అయినా ఆర్థిక అండగా ఇవ్వగల ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవు తుం దని తెలిపారు. పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో పర్యటించి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసు కున్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను భవిష్యత్తులో తెలుగుదేశం ప్రభుత్వం వస్తే పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ మహిళా నాయకురాలు వరలక్ష్మి యాదవ్, రాష్ట్ర మేదర కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుందరయ్య , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, భాస్కర్ యాదవ్, మధు నాయుడు,ముని రాజా, పార్లపల్లి దాము రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి విమాన గోపురము జీర్ణోదరణ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామీ దేవస్థానము తలకోన శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరీ అమ్మవారికి శ్రీమతి శ్రీ జీర్ణోదరణ విగ్రహ ప్రతిష్ట రేణుక దేవి భూమి రెడ్డీ వేణు గోపాల్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన శ్రీ అమ్మవారి విమాన గోపురము జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్టాపన మహా కుంబా షేకము 19-8-2023 వ తేది శనివారము నుండీ 21-8-2023 వ తేదీ సోమవారం వరకు ఎంతో వైభవముగా జరిగినది ముఖ్యముగా 21-8-2023 సోమవారము పంచమి తిథి ఉదయం 4 గంటలకు శ్రీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మరియు ఉదయం 9 గంటలకు శ్రీ సిద్దేశ్వరీ అమ్మవారి శిఖర కుంబా షేకము నందు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సదరు కుంబాబిషేకము అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించియున్నానని కార్యనిర్వహణాధికారి/ అర్చకులు మరియు చైర్మన్/ పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలియచేయడమైనది.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : సూళ్ళూరుపేట భవన నిర్మాణ కార్మికులు సూళ్ళూరుపేట కిలివేటి సంజీవయ్యకి తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘము పిలుపు మేరకు భ.ని.కా ఎదొర్కొంటున్న సమస్యలపై మెమొరాండము సమర్పిచారు. వారు ముఖ్యంగా పెండింగులోవున్న క్లైము పరిహారాలు తక్షణమే చెల్లించాలని, 2019 నుంచి ఆపివేసిన పథకాల బకాయలు ఆరోజు నుండి ఇవ్వాలని, వికలాంగులకు వృద్ధులకు పెన్షను ఏర్పాటు చేయాలని, సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటు ప్రకారము దారి మళ్ళించిన నిధులను బోర్డుకు జమ చేయాలని, భీమా, సహజమరణ, వివాహ ఖర్చులు, కాన్పులు, వితంతు పెన్షన్లు యధావిధిగా చెల్లించాలని తదితర సమస్యలమీద మెమొరాండము అందజేసారు. ఇందులో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘము అధ్యక్షులు కా. అల్లెయ్య, సిఐటియు ప్రధాన కార్యదర్శి కె లక్ష్మయ్య, జిల్లా భ.ని.కా సంఘం సభ్యులు వేణు, మన్నేముత్తూరు భ.ని.కా అధ్యక్షులు కె.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఆకట్టుకున్న ఫోటో ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - తిరుపతి : భవాని నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ విద్యార్థులను ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ తిరుపతి జిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈనెల 19న అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గత మూడు రోజులుగా ప్రెస్ క్లబ్ లో ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ఉన్నారు ఇందులో భాగంగా స్థానిక ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ను తిలకించడానికి క్యూ కట్టారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాధాకృష్ణ,కార్యదర్శి లావణ్య కుమార్,ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్, కేతరి మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వల్లివేడులో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలోని వల్లివేడు 33/11 కెవి ఉప కేంద్రంలో సోమవారం తిరుపతి ఎంఆర్పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి 5 ఏం వి ఏ ట్రాన్స్ ఫార్మర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వలన వల్లివేడు ఉప కేంద్రం పరిధి లో లో వోల్టేజ్ సమస్య తీరుతుందని ప్రజలకు , రైతులకు నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఈలు నరేంద్ర , శ్రీనివాసమూర్తి ఏఈలు జనార్దన్ రావు ,విజయభాస్కర్ రెడ్డి ,మోహన్ లైన్ ఇన్స్పెక్టర్ తులసి ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.